TIMES OF VARTHA (05-06-24)f_times of varha main (13-2).qxd 6/5/2024 7:00 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 05 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 322 | పేజీలు 06 | వెల : 6/-

కూటమి సునామీ

జూన్ 9న చంద్రబాబు ప్రమాణ స్వీకారం?

సిఎం పదవికి రాజీనామా చేసిన జగన్

పవన్‌తో చంద్రబాబు భేటీ.. ప్రభుత్వ ఏర్పాటుపై చర్చ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
ఎపిలో కూటమి ప్రభంజనాన్ని సృష్టించింది. టిడిపి, జనసేన, బిజెపి కూటమి మొత్తం 175 స్థానాల్లో టిడిపి 135, జనసేన 21, బిజెపి 8 స్థానాల్లో విజయ దుందుభి మో అధికార వైసిపి ఘోర పరాజయం పాలై ప్రతిపక్ష స్థానాన్ని సైతం కోల్పోయింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైంది. గెలవని నియోజకవర్గాల్లోనూ గెలుపుతో టిడిపి ఈ ఎన్నికల్లో హిస్టరీని క్రియేట్ చేసిం ది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ సాధించని విజయాలను ఈసారి చవి చూసింది. జనం ప్రాంతాలు, మతాలు, కులాలకు అతీతంగా ఒక్కటై సైకిల్ కు జై కొట్టారు. ఎస్‌సి నియోజకవర్గాల్లో సహజంగా తొలి నుంచి కాంగ్రెస్ ఆ తర్వాత వైసిపికి పట్టు ఉంది. అయితే ఇప్పుడు ఆ చరిత్రను టిడిపి తిరగరాసింది. ఒకటంటూ ఏమీ లేదు. అసలు అభ్యర్థులను చూడలేదు. ఒకే ఒక లక్ష్యం. వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జనం బట న్ నొక్కారని రిజల్ట్ ను చూస్తే అర్థమవుతుంది.

పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాల యానికి వచ్చారు. దీంతో పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనకు పెద్దయెత్తున స్వాగతం పలికారు. అద్భుతమైన విజయాన్ని అందుకున్న తర్వాత తొలిసారి పార్టీ కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు బాణాసంచాను కాల్చి పార్టీ కార్యకర్తలు పెద్దయెత్తున స్వాగతం పలికారు.

సిఎం పదవికి రాజీనామా చేసిన జగన్

ఎపి అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో సిఎం పదవికి జగన్ రాజీనామా చేశారు. జగన్ తన రాజీనామా లేఖను మంగళవారం సాయంత్రం ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్ కు పంపించారు. ఎపిలో టిడిపి కూటమి సునామీని సృష్టించడం, కూటమికి 165 సీట్లు రాగా, వైసిపి 10 స్థానాలకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడనుంది. ప్రమాణస్వీకారం, క్యాబినెట్ ఏర్పాటు తదితర అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

మిగతా 5లో..

ఎన్‌డిఎ హ్యాట్రిక్

మెజార్టీ ఫిగర్‌కు బీజేపీ దూరం

హిందీ రాష్ట్రాల్లో ఎదురు దెబ్బలు

ఆదుకోని అయోధ్య రామయ్య

గణనీయంగా పుంజుకున్న 'ఇండియా'

స్వల్ప ఆధిక్యతలో ఎన్డీఏ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఏకైక అతిపెద్ద పార్టీగా బిజె పి అవతరించినప్పటికీ ప్రభుత్వాన్ని సొంతంగా ఏర్పాటు చేయగల మెజారిటీని సాధించలేకపోవడంతో ప్రభుత్వ ఏ ర్పాటుకు ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలపై ఆధారపడక త ప్పని పరిస్థితి నెలకొంది. కాగా..ప్రతిపక్ష ఇండియా కూట మి కూడా బలమైన శక్తిగా ఆవిర్భవించడంతో ప్రభుత్వ ఏర్పాటు పై కొంత అనిశ్చితి ఏర్పడే అవకాశం కనపడుతోంది. లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమై గంటలు గడుస్తున్నప్పటికీ ఎగ్జిట్ పోల్స్ చూపించిన అంచనాలకు వాస్తవ పరిస్థితికి మధ్య పొంతన కనపడడం లేదు. ఏక పార్టీ పాలన ముగిసి మళ్లీ సంకీర్ణ రాజకీయాల శకం ప్రారంభమైనట్లు ఫలితాలు సూచిస్తున్నాయి. 543 సభ్యులతో కూడిన లోక్‌సభలో ప్రభుత్వ ఏర్పాటుకు 272 మంది సభ్యుల బలం అవసరం కాగా బిజెపి 240 స్థానాలకే పరిమితం కాగా ఎన్‌డిఎ కూటమి బలం దాదాపు 300 ఉండడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యాబలం సంపాదించుకుంది. మరోపక్కన చూస్తే ప్రతిపక్ష ఇండి యా కూటమి బలం 232 ఉండగా కాంగ్రెస్ పార్టీ సొం తంగా 99 స్థానాలను సొంతం చేసుకుంది. 2019 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ బలం రెట్టింపు పెరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడవసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పక్షంలో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును చేరుకోగలగుతారు. ఉత్తర్ ప్రదేశ్‌లో బిజెపి బలం తగ్గడం అక్కడ ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ పెరగడం, రాజస్థాన్, హర్యానాలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో బిజెపి అంచనాలకు గండిపడింది. ప్రభు త్వ ఏర్పాటుపై అధికార, ప్రతిపక్ష కూటములకు చెందిన నేతలు ఎవరి వ్యూహాలకు వారు పదునుపెడుతున్నారు.

కూటముల మధ్య పోటీ లేదు

రెండు కూటముల మధ్య పోటాపోటీ ఏమీ లేదని, భారీ మెజారిటీతో ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ చె ప్పారు. దేశ ప్రజలు మోడీ వెంటే ఉన్నారని కూడా ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే కాగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ప్రధాని మోడీపై విమర్శనాస్త్రాలను సంధి స్తూ తనను తాను అసాధరణ వ్యక్తిగా చిత్రీకరించుకునే మోడీ గద్దె దిగాల్సిన సమయం ఆసన్నమైందని, నైతిక బా ధ్యత వహించి ఆయన రాజీనామా చేయాలని కోరారు. ఇ దే ఈ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన సందేశమని ఆయన వ్యా ఖ్యానించారు. కాగా..80 పార్లమెంట్ సీట్లతో రాజకీయంగా అత్యం కీలక రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్ దేశ ప్రజలు ఆశ్చర్యపోయేలా తీర్పు ఇచ్చింది. గత ఎన్నికల్లో 62 స్థానాలను ఒంటిచేత్తో గెలుచుకున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో కేవలం 36 సీట్లకే పరిమితం కాగా బిజెపి వ్యతిరేక ఓట్లను సమీకరించుకున్న ప్రతిపక్ష సమాజ్‌వాది పార్టీ 34 సీట్లను గెలుచకుని తన బలాన్ని అపరిమితంగా పెంచుకుంది.

గత ఎన్నికల్లో ఆ పార్టీ కేవలం 5 సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ 6 స్థానాలలో విజయం సాధించింది. వారణాసిలో ప్రధాని నరేంద్ర మోడీ 1.5 లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించినప్పటికీ బిజెపికి చెందిన కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మాత్రం అమేథీలో గాంధీ కుటుంబ విధేయుడు, కాంగ్రెస్ అభ్యర్థి కిషోరీలాల్ శర్మ చేతిలో 1.32 లక్షల ఓట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఉత్తర్ ప్రదేశ్‌లో తన పార్టీకి అనుకూలంగా హిందూత్వ శక్తులను ఏకీకృతం చేసేందుకు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ రాయ్‌బరేలిలో రాహుల్ గాంధీ, కన్నౌజ్‌లో అఖిలేష్ యాదవ్ భారీ మెజారిటీతో వి జయపతాకం ఎగురవేశారు. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గత ఎన్నికల కన్నా ఏడు స్థానాలు అధికంగా 29 స్థానాలు గెలుచుకుని తన సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు రాష్ట్రంలో తిరుగులేదని నిరూపించారు. కాగా గత ఎన్నికలలో 18 సీట్లు గెలుచుకున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో 12 స్థానాలతో సరిపెట్టుకోక తప్పని పిరిస్థితి ఏర్పడింది. ఇక మధ్యప్రదేశ్‌లో బిజెపి క్లీన్ స్వీప్ చేసింది.

మొత్తం 29 స్థానాలను కమలం పార్టీ కైవసం చేసుకుంది. గుజరాత్‌లో సైతం 26 స్థానాలలో 25 సీట్లను బిజెపి గెలుచుకోగలిగింది. అయితే ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. బీహార్‌లో బిజెపి 12 స్థానాలు గెలుచుకోగా దాని మిత్రపక్షం నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడియు 13 స్థానాలు సొంతం చేసుకుంది. ఆర్‌జెడి 4 స్థానాలలో విజయపతాకం ఎగురవేసింది. రాజస్థాన్‌లో బిజెపికి 14 స్థానాలు, కాంగ్రెస్‌కు 8 స్థానాలు దక్కాయి. గత ఎన్నికలలో మొత్తం అన్ని స్థానాలను బిజెపి గెలుచుకుంది. హర్యానాలో బిజెపి ఎన్నికల ఫలితాలు షాక్ ఇచ్చాయనే చెప్పాలి. గత ఎన్నికల్లో పదికి పది స్థానాలను గెలుచుకున్న బిజెపి ఇప్పుడు కేవలం ఐదుకే పరిమితం కాగా మిగిలిన ఐదు కాంగ్రెస్ ఖాతాలో పడ్డాయి. మహారాష్ట్రలో మొత్తం 48 సీట్లు ఉండగా గత ఎన్నికలలో 23 సీట్లు గెలుచుకున్న బిజెపి ఇప్పుడు 11 సీట్లకే పరిమితం కాగా దాని మిత్రపక్షమైన శివసేన 7 స్థానాలు దక్కించుకుంది. మరోవైపు కాంగ్రెస్ 12 సీట్లు గెలుచుకోగా శివసేన(యుబిటి) 19, ఎన్‌సిపి(శరద్ పవార్) 7 సీట్లు గెలుచుకున్నాయి. ఒడిశాలో బిజెపి గొప్ప విజయాన్ని సొంతం చేసుకుంది. 19 లోక్‌సభ సీట్లలో బిజెపి విజయం సాధించగా బిజూ జనతా దళ్ ఒక స్థానానికే పరిమితమైంది.

తెలంగాణలో ఫిఫ్టీ..ఫిఫ్టీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలకు గానూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు సమానంగా చెరో 8 స్థానాలు దక్కించుకున్నాయి. కాంగ్రెస్ ఎనిమిది చోట్ల విజయం సాధించగా, బిజె పి 8 స్థానాల్లో విజయం సాధించింది. ఎంఐఎం త న సీటును పదిలపరుచుకోగా, బిఆర్ఎస్ ఎక్కడా ఖాతా తెరవలేక పోయింది. ఖమ్మంలో నామ నాగేశ్వరరావు (బిఆర్ఎస్)పై రఘురాం రెడ్డి (కాంగ్రెస్) విజయం సాధించగా, వరంగల్‌లో ఆరూరి రమేశ్ (బిజెపి)పై కడియం కావ్య (కాంగ్రెస్) విజయ దుం దుభి మోగించారు. నల్గొండలో సైదిరెడ్డి (బిజెపి)పై కుందూరు రఘువీర్ రెడ్డి (కాంగ్రెస్) గెలవగా, మహబూబాబాద్‌లో మాలోత్ కవిత (బిఆర్ఎస్)పై బలరాం నాయక్ (కాంగ్రెస్) గెలుపొందారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ విజ యం సాధించారు. భువనగిరిలో చామల కిరణ్ కు మార్ రెడ్డి (కాంగ్రెస్) జయకేతనం ఎగురవేశారు. నాగర్‌కర్నూల్‌లో మల్లు రవి (కాంగ్రెస్), పెద్దపల్లి లో గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్) విజయం సాధించా రు. ఎంఐఎం పార్టీ ఒక్క స్థానంలో పోటీ చేయగా, ఆ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ వరుసగా ఐదోసారి హైదరాబాద్ ఎంపీగా విజయం సాధించారు.

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు వీరే..

నియోజకవర్గం గెలిచిన అభ్యర్థి పార్టీ మెజార్టీ

నల్గొండ కుందూరు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ 5,59,905
ఖమ్మం రఘురాంరెడ్డి కాంగ్రెస్ 4,67,847
వరంగల్ కడియం కావ్య కాంగ్రెస్ 2,20,339
మహబూబాబాద్ బలరాం నాయక్ కాంగ్రెస్ 3,49,165
జహీరాబాద్ సురేశ్ షెట్కార్ కాంగ్రెస్ 46,188
భువనగిరి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ 2,22,170
నాగర్‌కర్నూల్ మల్లు రవి కాంగ్రెస్ 94,414
పెద్దపల్లి గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ 1,31,364
సికింద్రాబాద్ కిషన్‌రెడ్డి బిజెపి 49,944
మల్కాజ్‌గిరి ఈటల రాజేందర్ బిజెపి 3,91475
చేవెళ్ల కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బిజెపి 1,72,897
మహబూబ్‌నగర్ డి.కె.అరుణ బిజెపి 4,500
మెదక్ రఘునందన్‌రావు బిజెపి 39,139
కరీంనగర్ బండి సంజయ్ బిజెపి 2,25,209
నిజామాబాద్ ధర్మపురి అర్వింద్ బిజెపి 1,09,241
అదిలాబాద్ గోడం నగేష్ బిజెపి 90,652
హైదరాబాద్ అసదుద్దీన్ ఎంఐఎం 3,38,087

మిగతా 5లో..

బీజేపీకి యూపీ దెబ్బ

ఉత్తరప్రదేశ్‌లో భారీగా తగ్గిన బీజేపీ సీట్లు

అనూహ్యంగా పుంజుకున్న సమాజ్‌వాదీ

అయోధ్య ఆలయం ఉన్న చోటా బీజేపీ ఓటమి

రాయ్‌బరేలీలో రాహుల్ గాంధీ జయభేరీ

లక్నో : బీజేపీ ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉత్తరప్రదేశ్ ప్రజలు ఈసారి ఆ పార్టీకి చేదు ఫలితాలను మిగిల్చారు. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు కలిగిన రాష్ట్రంలో బీజేపీ భారీగా సీట్లు కోల్పోయింది. యూపీలోని మొత్తం 80 నియోజకవర్గాలకు గానూ బీజేపీ 2014లో 71 స్థానాలను, 2019లో 62 స్థానాలను గెలుచుకున్నది. ఈ ఎన్నికల్లో మాత్రం బీజేపీ 74 స్థానాల్లో పోటీ చేసి 33 స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీ పొత్తు ఇక్కడ బీజేపీ సీట్లకు భారీగా గండి కొట్టింది. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ అనూహ్యంగా పుంజుకున్నది. అయోధ్య రామమందిర నిర్మాణం బీజేపీకి రాజకీయంగా లాభం చేకూర్చలేదు. ఆ పార్టీ గొప్పగా చెప్పుకున్న యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ పాలసీ బెడిసికొట్టింది. రాష్ట్రం నుంచే పోటీ చేసినప్పటికీ మోదీ మ్యాజిక్ ఈసారి పని చేయలేదు. అప్నాదల్(సోనేవాల్), ఆర్ఎల్‌డీ, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, నిషాద్ పార్టీలతో పొత్తు కుదుర్చుకొని, సామాజిక సమీకరణాలను అనుకూలంగా మార్చుకునేందుకు కమలం పార్టీ చేసిన ప్రయత్నాలు కూడా అంతగా ఫలించలేదు.

బీజేపీ స్పీడ్‌కు ఇండియా కూటమి బ్రేకులు

ఉత్తరప్రదేశ్‌లో పదేండ్ల తర్వాత మొదటిసారి బీజేపీ దూకుడుకు బ్రేకులు పడ్డాయి. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీల పొత్తు ఇండియా కూటమికి సత్ఫలితాలను ఇచ్చింది. 2014లో కేవలం 5 స్థానాలు, 2019లో 5 స్థానాలకే పరిమితమైన సమాజ్‌వాదీ పార్టీ ఈసారి 62 స్థానాల్లో పోటీ చేసి ఏకంగా 37 స్థానాలను కైవసం చేసుకుంది. 2019లో ఒకే ఒక్క స్థానానికి పరిమితమై ఉనికి కోల్పోయే స్థితిలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఆరు స్థానాలను గెలుచుకుంది. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఓడిపోయిన అమేథీలో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీలాల్.. స్మృతి ఇరానీని ఓడించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 05-06-2023

ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్

కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు

1,09,241 ఓట్ల మెజారిటీతో ధర్మపురి అరవింద్ ఘన విజయం

ద్వితీయ స్థానంలో 4,83, 077 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి

బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు దక్కిన 1,02,406 ఓట్లు

ఎంపీగా గెలుపొందిన అరవింద్ కు నియామక పత్రం అందజేసిన రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికలలో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు నియోజకవర్గంలోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోలైన ఓట్లను డిచ్పల్లి మండలం నడిపల్లిలోని సీఎంసీ కళాశాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మంగళవారం లెక్కింపు జరిపారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ ప్రక్రియను ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్, లలిత్ కుమార్ లు ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఫలితంగా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా పూర్తయ్యింది. ఉదయం 5 గంటల నుంచే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుంచి వెంటవెంట ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, వెంటదివెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే పోస్టల్ బ్యాలెట్లతో పాటు, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించారు. మొత్తం 29 మంది అభ్యర్థులు పోటీ చేయగా, ఒక్కో అభ్యర్థి వారీగా పోల్ అయిన ఓట్ల వివరాలను ప్రకటించారు. ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 13 రౌండ్లలో పూర్తి చేయగా, బోధన్ 14 రౌండ్లు, నిజామాబాద్ అర్బన్ 15 రౌండ్లు, నిజామాబాద్ రూరల్ 15 రౌండ్లు, బాల్కొండ 14 రౌండ్లు, కోరుట్ల 15 రౌండ్లు,జగిత్యాల 15 రౌండ్లలో కౌంటింగ్ జరిపిన మీదట రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తుది ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎం.పీ ధర్మపురి అరవింద్ కు పోస్టల్ బ్యాలెట్లను కలుపుకుని మొత్తం 5,92,318 ఓట్ల వచ్చాయని, రెండవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవం రెడ్డికి 4,83,077 ఓట్లు పోల్ అయ్యాయని వివరించారు. దీంతో బీజేపీ అభ్యర్థి అరవింద్ 1,09,241 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని కలెక్టర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ కు 1,02,406 ఓట్లు వచ్చాయని తెలిపారు. నోటాకు 4,440 పోల్ అయ్యాయని, మొత్తం 7,780 పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో 414 ఓట్లు వివిధ కారణాల వల్ల చెల్లుబాటు కాలేదని వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొందిన ధర్మపురి అరవింద్ కు పరిశీలకుల సమక్షంలో కలెక్టర్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. కాగా, రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండి ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు నిశితంగా పర్యవేక్షణ జరిపారు.కౌంటింగ్ కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి,144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు.కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏ.డీ.ఈ తోట రాజశేఖర్ నేతృత్వంలో ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు.పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు,వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా,ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపును పూర్తి చేసి పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా ముగించడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృతమైంది. ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లాలో ఎన్నికలను సాఫీగా నిర్వహించడానికి సహకరించిన వారందరికీ రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అంకితభావంతో కృషి అధికారులు,సిబ్బందిని అభినందించారు.

అట్టహాసంగా అన్వర్ మెమోరియల్ హ్యాండ్ బాల్ టోర్నీ

టైమ్స్ ఆఫ్ వాస్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి యాసిన్ ఆధ్వర్యంలో మొదటి రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ అన్వర్ మెమోరియల్ టోర్నమెంట్ మంగళవారం స్థానిక డిఎస్ఏ మైదానంలో అట్టహాసంగా ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రంలోని 10 మెన్ 5 ఉమెన్ జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి వరంగల్ హ్యాండ్ బాల్ కార్యదర్శి విష్ణువర్ధన్ హాజరై మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ కు ఎనలేని సేవలు అన్వర్ చేశారని, మహమ్మద్ అన్వర్ హ్యాండ్ బాల్ క్రీడను రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దారని ఆయన తరువాత నిజామాబాద్ జిల్లా అన్వాల్ అసోసియేషన్ కార్యదర్శి నెరవేరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నిజామాబాద్ జిల్లా కార్యదర్శి తనను హ్యాండ్ బాల్ క్రీడకు పరిచయం చేసింది అన్వర్ ఆయన స్థానంలో ప్రస్తుతం జిల్లా అసోసియేషన్ కార్యదర్శిగా జిల్లా హ్యాండ్ బాల్ క్రీడ లో రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దుతానని రాష్ట్ర అసోసియేషన్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. ఈ టోర్నమెంట్ మంగళవారం, బుధవారం రెండు రోజులు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసి టోర్నీ ప్రారంభించారు. టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో కరీంనగర్ జట్టు డైమండ్ హెచ్ బీ జట్టు తలపడగ డైమండ్ హెచ్ బీ జట్టు 18 -3 తేడాతో కరీంనగర్ జట్టు పై, నిజామాబాద్ ఆదిలాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో 13 -2 తేడాతో నిజామాబాద్ జట్టు అదిలాబాద్ జట్టుపై, మహబూబ్నగర్, కరీంనగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్లో 23 - 11 తేడాతో మహబూబ్నగర్ జట్లు విజయాలు సాధించాయి. ఈ టోర్నీకి రెఫ్రిలుగా మనీతేజ, హసన్, షోయబ్, సరఫరాజ్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో షాబుద్దీన్, మధు, కరీంనగర్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మానిక్ బండార్ గ్రామస్తులు మాన వత్వం చాటు కున్నారు. సంచార జాతి సీస కమ్మరి కులానికి చెందిన వీరేశం, బతుకు దెరువు కోసం,కొన్ని నెలలుగా మానిక్ బండార్ గ్రామంలో రోడ్డు ప్రక్కన, కుటుంబ సభ్యులతో కలిసి, చిన్న చితుక కమ్మరి పనులు చేస్తూ వచ్చిన సొమ్ము తోనే, తాను, కుటుంబసభ్యులు జీవిస్తున్నారు.వీరేశం04-06-2024 మంగళవారం మృతి చెందాడు.మృతిని కుటుంబ సభ్యులు రోధించడముతో చుట్టు ప్రక్కన వారు, గ్రామప్రజలు గుమిగూడి మృతుని కుటుంబం జీవన పరిస్థితి చూసి,తలా కొంచెం డబ్బు పోగు చేసి హిందూ సంప్రదాయంగ అంతః క్రియలు పూర్తి చేశారు.

బాన్సువాడ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి ప్రథమ స్థానం

బిజెపికి ద్వితీయ స్థానం, బారాసాకు తృతీయ స్థానం దక్కింది

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బాన్సువాడ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ప్రథమ స్థానం, బిజెపికి ద్వితీయ స్థానం, భరసా కు తృతీయ స్థానం దక్కింది. మంగళవారం నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ లో బాన్సువాడ నియోజకవర్గం లో బారాసకు 21 వేల 47 ఓట్లు రాగా,బిజెపికి 57,200,కాంగ్రెస్ పార్టీకి 66 వేల 63 ఓట్లు వచ్చాయి. మొత్తం మీద బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి 8, 863 ఓట్ల లీడ్ వచ్చింది. జుక్కల్ నియోజకవర్గం లో బారాసాకు 20,594,బిజెపికి 55, 907, కాంగ్రెస్ పార్టీకి 64, 809 ఓట్లు వచ్చాయి.మొత్తం మీద జుక్కల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి 8, 902 ఓట్ల మెజారిటీ లభించింది.బాన్సువాడ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, జుక్కల్, రెండు నియోజకవర్గాలు కలిపి 17, 765, ఓట్ల మెజార్టీ కాంగ్రెస్ పార్టీకి లభించింది.

నిజామాబాద్ గడ్డపై కాషాయ జండా

బీజేపి శ్రేణుల్లో సంబరాలు

ఇదీ మోడీ కుటుంబ సభ్యులు గెలుపు.. అరవింద్

దేశంలో మూడో సారి మోడీ ప్రధాని

ఎంపీగా విజయోత్సవంలో బీజేపి ఎంపీ ధర్మపురి అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఇందూరు గడ్డపై భారతీయ జనతా పార్టీ మరోసారి కాషాయ జండా ఎగరవేసింది. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ లో మూడో సారి కాషాయ జెండాకు ప్రజలు పట్ట కట్టారు. నిజామాబాద్ రూరల్, బాల్కొండలో బీజేపీ అత్యధికంగా మెజారిటీ సాధించింది. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ రెండోసారి భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. ఇది నా గెలుపు కాదు.. మోడీ కుటుంబం గెలుపు అని, గెలుపు కోసం నా కంటే ఎక్కువ కష్ట పడ్డది మోడీ కుటుంబం, రైతులు, యువతకు, ప్రత్యేకంగా మహిళ మూర్తులకు బీజేపీ వైపు మొగ్గు చూపిన ప్రతి ఒక్కరికీ చేతులు జోడించి పాదాభివందనం చేస్తున్నన్నారు. కష్టపడి పని చేసిన పార్టీ ఎమ్మెల్యేలు, మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులకు ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు. కేంద్రంలో మూడో సారి మోడీ ప్రధానమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారని, ఇది శుభ పరిణామం అన్నారు. మోడీ ప్రధాని కావడంతో దేశానికి ముఖ్యంగా నిజామాబాద్ కు మంచి రోజులు రానున్నాయని, ఇది చాలా సంతోషకరమైన ఫలితాలు అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మోడీ భారతదేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకుపోవాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆ శ్రీరాముని కోరుకుందామన్నారు.చిరు జల్లులు గెలుపుతో స్వాగతం పలికాయి. బీజేపి శ్రేణులు ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, జిల్లా పార్టీ కార్యదర్శి న్యాలం రాజు, లక్ష్మీనారాయణ, స్రవంతి రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల లెక్కింపు ఫలితాల పరంపర

ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థుల బలాబలాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

2024 నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికలు ఉత్కంఠ భరితంగా జరిగాయి. మంగళవారం వెలువడిన తుది ఫలితాలలో బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ 5,92,318 ఓట్లు సాధించారు. కాగ నోటకు 4,440 ఓట్లు రావడం గమనార్హం. వివరాలు ఇలా ఉన్నాయి... బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు మొత్తం 5,92,318 రాగ అందులో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 4074, ఈవీఎం ద్వారా 5,88,244 ఓట్లు సాధించారు.కాంగ్రెస్ అభ్యర్థి తాడిపర్తి జీవన్ రెడ్డి మొత్తం 4,83,077 ఓట్లు సాధించగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,576, ఈ వీఎం ద్వారా 4,80,501 సాధించి రెండో స్థానంలో నిలిచారు.బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మొత్తం 1,02,406 ఓట్లు రాగ,పోస్టల్ 477,ఈ వి ఎం ద్వారా 1,01,929 సాధించి మూడో స్థానంలో నిలిచారు. నోట పోస్టల్ బ్యాలెట్ 43, ఈవీఎం ద్వారా 4,440, మొత్తం 4,483 ఓట్లు రావటం జరిగింది. స్వతంత్ర అభ్యర్థులలో గంట చరితారావు కు 5,710, అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ పార్టీ యుగేందర్ గట్లకు 5,453 ఓట్లు, కోటగిరి శ్రీనివాస్ కు 5312 సాధించారు.

జహీరాబాద్ ఎంపీ కి శుభాకాంక్షలు తెలిపిన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

జహీ రాబాద్ పార్లమెంట్ నియో జకవర్గం ఎంపీగా విజయం సాధించిన కాంగ్రెస్ నేత సురేష్ షెట్కర్ కు టీపీసీసీ సభ్యుడు, రాష్ట్ర తెలంగాణ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్, కాసుల బాలరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎంఎని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాలేక్, పాల్గొన్నారు.

బాన్సువాడలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు

బాణాసంచా కాల్చి, ర్యాలీలు తీసి, స్వీట్లు పంచుకొని ,హర్షాన్ని, ఆనందాన్ని, వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సురేష్ షెట్కర్ మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ లో ఘనవిజయం సాధించిన శుభ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాలలో, పట్టణాలలో, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బైక్ ర్యాలీలు నిర్వహించారు. బాణాసంచా పేల్చారు. స్వీట్లు పంచుకొని హర్షాన్ని, ఆనందాన్ని ,వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ సమిష్టిగా కృషిచేసి, ఏకతాటిపై నిలబడి, విజయం సాధించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుని బహుమతిగా పంపామని గుర్తు చేశారు. ఇది జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విజయమని అభివర్ణించారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు, అభిమానులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు, కృతజ్ఞతలు, ధన్యవాదములు, తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, ర్యాలీలు నిర్వహించి, కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి ,అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాన్సువాడ రెవెన్యూ డివిజన్

కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కాంగ్రెస్ ఉత్సవాలు సంబరాల లో మాజీ జెడ్పిటిసి నార్ల రత్న కుమార్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాసాని చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు కాసుల రోహిత్, బాడీ శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ ,సలీం, లా యక్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయం సాధించడంతో పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నేతలు టపాసులు కాల్చి,మిఠాయిలు పంచిపెట్టి,వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్క ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్,బత్తుల రమేష్,మండ భాస్కర్, నేరువట్ల శ్రీనివాస్,గడ్డం రజిని,ఎండి నయీం,వడ్లూరి సునీల్,కనకం రాజు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 05-06-2023

మెదక్‌లో బీజేపీ పార్టీ ఘన విజయం

పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి ధన్యవాదములు

రెండవ స్థానంలో కాంగ్రెస్ నీలం మధు

మూడవ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ వెంకట్రాంరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్
మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్లో ఏడు నియోజకవర్గాలు ఉండగా ఆరు నియోజకవర్గ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వారు ఉన్నారు. మెదక్ ఎంపీ స్థానం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నా మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావుకు భారీ షాక్ తగిలింది. మెదక్ పార్లమెంట్లో అందరి అంచనాలను మించి బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు 33727ంఓట్ల అత్యధికంతో విజయం సాధించారు. టిఆర్ఎస్ పార్టీ నుంచిఎమ్మెల్సీ మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి బరిలో నిలిపారు రెండుసార్లు మెదక్ పార్లమెంట్ పై టిఆర్ఎస్ విజయం సాధించడంతో ఈసారి కచ్చితంగా గెలుస్తారన్న ధీమాతో వెంకట్రాంరెడ్డి నీ నిలబెట్టారు.ఎమ్మెల్యేలు సైతం గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు కానీ తన వాక్పతుర్యంతో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు రౌండ్ రౌండ్ కు మెజారిటీ పెరుగుతూ వచ్చింది. ఇంకా కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గత అసెంబ్లీ ఎన్నికల్లో బి ఎస్పీ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి 46 వేల ఓట్లు సాధించారు తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు మొదటి రెండు రౌండ్లు కొంచెం పోటీ ఇచ్చిన రెండోస్థానాన్ని నిలబెట్టుకున్నారు. నీలం మధు అభ్యర్థి పోటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం చేసిన గెలవలేకపోయాడు. జిల్లా ఇన్చార్జి మంత్రి సురేఖ కొండా సురేఖ మైనంపల్లి హనుమంతరావు జగ్గారెడ్డి కాంగ్రెస్ ఇంచార్జీలు అహర్నిశలు కష్టపడి పనిచేసిన మెదక్ పార్లమెంట్ ప్రజలు బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపారు. కాంగ్రెస్ ప్రత్యర్థిన నీలం మధు పై 33,727ంవేల పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ ఈ విజయం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడ్డ ఫలితం అని పార్టీ గెలవడానికి పని చేసినటువంటి ప్రతి ఒక్క కార్యకర్త కి బిజెపి పై అభిమానంతో ఓటు వేసిన నాపై ప్రేమతో ఓటు వేసిన ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ రాజకీయాల్లో పరిచయం అవసరం వ్యక్తి రఘునందన్ రావు.. అనునిత్యం తన పార్టీ క్యాడర్ కు అందుబాటులో ఉంటాడనే పేరు ఆయన సొంతం. ఆయన ప్రదర్శించే మొండి ధైర్యం, పట్టుదల నిజంగా స్ఫూర్తిదాయకం.. పడినా ప్రతి సారి అంతకంటే.. వేగంగా ముందుకు సాగాడు. రఘునందన్ రావు రాజకీయ ప్రస్థానం ఇదే..మాటలలో చతురత, కార్య శీలతలో దక్షత, విమర్శలలోనూ వైవిధ్యత అన్ని వేరసి ఆయనను రాజకీయాల్లో ప్రత్యేకంగా నిలిపాయి. మాట్లాడటమంటే.. ఊకదంపుడు ఉపన్యాసాలు కాదు.. వివాదాస్ప వ్యాఖ్యలు చేయడం కాదు.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అంత కంటే కాదనీ, మాట్లాడే ప్రతి పదంలో సమగ్రత, వివరణ, విశ్లేషణ ఉండాని చాటి చెప్పిన నేత. ఓ వేళ ప్రభుత్వాన్ని విమర్శించాల్సి వస్తే.. పక్కా ఆధారాలతో నిలదీయడం ఆయన నైజం. విమర్శలను సైతం వివరణాత్మకంగా చేసే నేత ఆయనే బీజేపీ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు. ఈ సమయంలో రఘునందన్ రావు రాజకీయ ప్రస్థానం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..రఘునందన్ రావు మొదట తెలంగాణ రాష్ట్ర సమితికి చెందినవాడు. అతను ఏప్రిల్ 27, 2001 నుండి తెలంగాణ రాష్ట్ర సమితితో ఉన్నాడు . అతను పొలిట్‌బ్యూరో సభ్యుడు, మెదక్ జిల్లా కన్వీనర్. 14 మే 2013 న తెలుగు దేశ పార్టీ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రబాబు నాయుడుతో భేటీ అయ్యారనే ఆరోపణలపై ఆయనను తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుండి సస్పెండ్ చేశారు. తదనంతరం ఆయన కాంగ్రెస్ లో చేరారు కానీ ఆ పార్టీ విధానాలు నచ్చకపోవడంతో కొద్ది రోజులకు బీజేపీ లో చేరారు, 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని దుబ్బాక నియోజకవర్గం నుండి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేశారు 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో రఘునందన్ రావు బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.ఆయన తెలంగాణలోని భారతీయ జనతా పార్టీ అధికారిక ప్రతినిధి. పస్తుతం 2020 నవంబరు ఏడో తేదీన జరిగే దుబ్బాక శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీజేపీ అభ్యర్థి గా పోటీచేసారు.తెలంగాణ రాష్ట్రం దుబ్బాకాకు చెందిన ఎమ్మెల్యేగా (ఉప ఎన్నిక 2020 లో) 1068 ఓట్ల మెజారిటీతో విజయం సాదించారు.గెలుపు పత్రాన్ని అందుకున్న రఘునందన్ రావు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆయనకు గెలుపు పత్రాన్ని అందజేశారు. అనంతరం బిజెపి నాయకులు పార్టీ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ఘన విజయం

జిల్లాలో హస్తం జోరు

అన్ని స్థానాల్లో కాంగ్రెస్ ఆధిక్యత

రెండవ స్థానంలో బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్

మూడవ స్థానానికి పరిమితమైన బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ విజయం కైవసం చేసుకున్నారు. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మొదటి నుంచి తన ఆధిక్యతను ప్రదర్శించింది. బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ రెండో స్థానంలో నిలువగా, బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మూడవ స్థానానికి పరిమితమయ్యారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 15 లక్షల పైచిలుకు ఓటర్లు ఉండగా, 10 లక్షల పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు 4,75,587 ఓట్లు పోల్ కాగా, 3,44,223 ఓట్లు బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కు పోల్ కావడంతో, సమీప బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ పై కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1,31,364 ఓట్ల మెజార్టీతో విజయం కైవసం చేసుకోగా, బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు 1,93,356 ఓట్లు నమోదు కావడంతో మూడో స్థానానికి పరిమితమ య్యారు. పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించిన గడ్డం వంశీకృష్ణ కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్, ముజామిల్ ఖాన్ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉండగా, జిల్లాలో 3 నియోజకవర్గాలు, పెద్దపల్లి జిల్లాలో 4 నియోజకవర్గాలు కలవు. ఏడు నియోజకవర్గాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం కైవసం చేసుకున్నారు.అసెంబ్లీ ఎన్నికల కన్నా పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అనూహ్యంగా పుంజుకొని, రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. కాగా జిల్లాలో సైతం కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిక్యతను ప్రదర్శించింది. జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు 59,489 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కు 33,775 , బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు 26,748 ఓట్లు నమోదు కాగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు 25,714 ఓట్ల మెజార్టీ లభించింది. బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు 57,157 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కు 32,577, బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు 22,453 ఓట్లు నమోదు కాగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు 24,588 ఓట్ల మెజార్టీ లభించింది. మంచిర్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు 79,101 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కు 59,717 , బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు 21,614 ఓట్లు నమోదు కాగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు 19,385 ఓట్ల మెజార్టీ లభించింది. కాగా జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గానికి గడ్డం వంశీకృష్ణ తండ్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తుండగా, బెల్లంపల్లి నియోజకవర్గానికి పెద్దనాన్న గడ్డం వినోద్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎంపి గా గడ్డం వంశీకృష్ణ గెలుపుతో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని తాకాయి.

మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో మహబూబాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం దాశరథి సెంటర్లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఉగ్గంపల్లి, విస్సంపల్లి, జయ్యారం గ్రామాలలో బాణాసంచా కాల్చి పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల మురళీధర్, రెడ్డి రావుల రంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ చిన్నగుడూరు మండల ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, టౌన్ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్ పాషా, కో ఆప్షన్ మెంబర్ మీర్జా మోసిన బెగ్, మండల యూత్ అధ్యక్షులు వెంకన్న ముదిరాజ్, యూత్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్, భద్రయ్య, యకాన్న, సుధాకర్, గాడి పెల్లి జీవన్, ఉప్పలయ్య, బొల్లు యాకన్న, మండల నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా సీట్ల కేటాయింపు

మోడల్ పాఠశాలలో పూర్తైన అభ్యర్థుల ఎంపిక

నేడు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:
పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లను పూర్తి మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా కేటాయించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ జయకృష్ణా రెడ్డి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల నందు 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశం కొరకు నిర్వహించిన పరీక్ష ఫలితాల ఆధారంగా 100 మంది విద్యార్థులను మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగిందని, అదేవిధంగా 7వ తరగతి నందు మిగిలి ఉన్న రెండు సీట్ల గాను ప్రవేశ పరీక్ష మెరిట్ ఆధారంగా ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో 8, 9, 10 వ తరగతుల నందు ప్రస్తుతం సీట్లు ఖాళీగా లేవని, ఒకవేళ పాఠశాల ప్రారంభమైన తర్వాత ఏవైనా సీట్లు ఖాళీ అయితే మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర నందు ప్రవేశం కొరకు దరఖాస్తు చేస్తున్న అభ్యర్థుల నుండి వారి పదవ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిసి, బైపిసి, సిఈసి, ఎంఈసి గ్రూపులందు సైతం విద్యార్థులు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. 6, 7వ తరగతులు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కొరకు ఎంపికైన అభ్యర్థుల జాబితా జూన్ 5న పాఠశాల నోటీసు బోర్డు నందు ప్రదర్శించడం జరుగుతుందని అదేవిధంగా ఎంపికైన అభ్యర్థులకు ఫోన్ ద్వారా సైతం సమాచారం చేరవేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులందరూ సంబంధిత పత్రాలతో జూన్ 5 నుండి జూన్ 10 లోపు పాఠశాలలో ప్రవేశం పొందగలరని సూచించారు. లేని యెడల ఆ సీటు రద్దు చేసి, మెరిట్ ప్రకారం తర్వాత అభ్యర్థికి కేటాయించబడుతుందని తెలిపారు.

బీజేపీ గెలుపుతో ఎడపల్లి అంబరాన్నంటిన సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి
దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ స్పష్టమైన మెజారిటీ సాధించడంతో పాటు నిజా మాబాద్ పార్లమెంట్ సభ్యునిగా ధర్మపురి అరవింద్ గెలుపుతో బిజెపి శ్రేణుల ఆనందాలు అంబరాన్ని అంటాయి. భారతీయ జనతా పార్టీకి, ఎన్డిఏకు దేశ వ్యాప్తంగా 290 పైన పార్లమెంట్ స్థానాలు రావడంతో ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో బాణాసంచా టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించారు. ప్రాంతీయ పార్టీలు కలిసినా ఒక బీజేపీ పార్టీకి ఏం చేయలేక పోయాయని దేశంలో,రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ హవా నడుస్తుందని బిజెపి మండల నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ 8 స్థానాలను సాధించి కాంగ్రెస్, బిఆరెస్ పార్టీ లకి చెక్ పెట్టిందని వారు అన్నారు.దేశంలో రాష్ట్రంలో ఇక ముందు బిజెపినే ఉంటుందని మిగతా ఏ పార్టీలకు స్థానం లేదని ఈఎన్నికల్లో ప్రజలు తీర్పు నివ్వడం వల్ల వెల్లడైందని వారన్నారు. ప్రతిష్టాత్మకంగా మారిన నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బిజెపి పార్టీ అభ్యర్థి విజయానికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించిన బిజెపి కార్యకర్తలకు నాయకులకు వారు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విజయోత్సవ సంబరాలు నిర్వహించిన వారిలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ పాటి ప్రకాష్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, జనరల్ సెక్రటరీ సృజన్, నాయకులు కందగట్ల రాంచందర్,ఎంపిటిసి మంద సంజీవ్,లక్ష్మణ్ గౌడ్, సూర్య నారాయణ, హన్మాండ్లు, ఆంజనేయులు, సాయి, చైతన్య, సాయి, అరుణ్, సుధాకర్,భూషణ్, నిఖిల్,జగన్, శివయ్య,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండకల్ లో బిజెపి నాయకుల సంబరాలు

శంకరపల్లి :
శంకరపల్లి మండల పరిధి లోని కొండకల్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిచిన సందర్భంగా బీజేపీ నాయకులు ప్రధాన చౌరస్తాలో టపాసులు కాల్చి, సంబరాలు చేసుకున్నారు. 179021 మెజారిటీ తో చేవెళ్ల గడ్డపై కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలవడం ఆనందకరమని పార్టీ నాయకులు తెలియజేశారు.

తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి

నారాయణరెడ్డి స్ఫూర్తితో ముందుకు సాగాలి

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:
తెలంగాణ సాయుధ పోరాట యోధులు నల్లగొండ జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు సిపిఐ తొలితరం నేత దివంగత కామ్రేడ్ రావి నారాయణ రెడ్డి 117 వ జయంతి మంగళవారం అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధి పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీలో గల సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ తో కలసి మాట్లాడుతూ కామ్రేడ్ రావి నారాయణరెడ్డి ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ భావజాలాన్ని పటిష్టంగా బలపరిచిన గొప్ప వామపక్ష నాయకుడన్నారు,సుమారు 700 ఎకరాల సొంత భూమిని నిరుపేదలకు పంచి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన తొలి భూ పోరాట యోధుడని,భారత పార్లమెంటు భవనాన్ని ప్రారంభించిన మొదటి పార్లమెంట్ సభ్యుడని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన అలుపెరుగని పోరాటయోధుడని కొనియాడారు. రావి నారాయణరెడ్డి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఎన్ని అడ్డంకులు అవాంతరాలు ఎదురైన మొక్కవోని ధైర్యంతో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని మూడు కాలనీలను ఏర్పాటుచేసి నేటి తరానికి రావి నారాయణరెడ్డి అందించిన సేవలు వారి హృదయాల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా రావి నారాయణ రెడ్డి పేరుతో మూడు కాలనీలకు నామకరణం చేయడం జరిగిందన్నారు.రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రి భూ పోరాటంలో పాల్గొంటున్న ఇల్లు లేని నిరుపేదలందరూ రావి నారాయణరెడ్డి పోరాటపటిమనూ గుర్తెరిగి ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సిపిఐ పార్టీ

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 05-06-2023

ఓటింగ్ శాతాన్ని మెరుగుపరుచుకున్న కాంగ్రెస్

అసెంబ్లీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గంలో గణనీయంగా ఇన్చార్జి బండి రమేష్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ శాంతాన్ని గణనీయంగా మెరుగుపరుచుకుంది గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన బండి రమేష్ కి 56% ఓట్లు అంటే 67 వేల ఓట్లు పోలయ్యాయి. కేవలం ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి నుంచి పోటీ చేసిన సునీత మహేందర్ రెడ్డి కి 48.4% ఓట్లు పోలయ్యాయి అంటే 86000 ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వచ్చాయి. సుమారు 20వేల ఓట్లు అధికంగా కాంగ్రెస్ పార్టీ తెచ్చుకుంది. గత 15 సంవత్సరాలుగా కూకట్పల్లిలో కాంగ్రెస్ పార్టీకి అసలు లీడరే లేడు అనే పరిస్థితిలో గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కేవలం 15 రోజుల వ్యవధిలో బండి రమేష్ కి కూకట్పల్లి నియోజకవర్గం సీట్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం కేటాయించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు రమేష్ తన అస్త్ర శస్త్రాలను సమకూర్చుకొని పోరాటంలోకి దిగి 67 వేల ఓట్లు సాధించారు. అయితే రమేష్ ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీని అంటి పెట్టుకొని తన సేవలు కొనసాగించారు ప్రతి రోజు బాలానగర్లోని పార్టీ కార్యాలయం రావడం కార్యకర్తలు అందుబాటు లో ఉండటం తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం కార్యకర్త లు ఏ కార్యక్రమానికి పిలిచినా రాను అనకుండ వెళ్లడం పరిచయాలను పెంచుకోవడం ద్వారా పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో భాగంగా ప్రకటించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వాటిని అమలు చేయడంలో రమేష్ విజయం సాధించగలిగారు. దీంతో ప్రజల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూల ధోరణి ఏర్పడింది ఈ నేపథ్యంలో గత నెల 13 జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కూకట్పల్లి నియోజకవర్గం నుంచి పార్టీ 86వేల ఓట్లను పొందగలిగింది దీనిపై ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ స్పందిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గణనీయంగా పుంజుకున్నది అనడానికి ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల రిజల్ట్ నిదర్శనం అన్నారు దీనికి కారణం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అన్నారు తినే పద్యంలో కూకట్పల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలకు మరింత చెరువుగా తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తామని నియోజవర్గంలో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటు లో ఉంటానని వారి సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఆయన హామీ ఇచ్చారు. తన అసెంబ్లీ ఎన్నికల్లో కంటే పార్లమెంటు ఎన్నికల్లో 35% ఓట్లు అధికంగా పార్టీకి వచ్చేలా కృషి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయాన్ని ముందే జోస్యం చెప్పిన టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధిని సన్మానించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు వీరపాక నరసింహ

తల్లిదండ్రుల ఆశీర్వాదలు తీసుకుంటున్న భువనగిరి ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపు

కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు.. వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

లోక్ సభ ఎన్నిక ఫలితాల్లో మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూమల్కాజిగిరి పార్లమెంట్ లో మొట్టమొదటిసారి భారతీయ జనతా పార్టీ గెలుపొందడం జరిగిందని అన్నారు. ఈటల రాజేందర్ తెలంగాణ ఏర్పాటైన తర్వాత జరిగిన మల్కాజిగిరి మూడో లోక్ సభ ఎన్నికల్లో 3,87,375 పైచిలుకు మెజారిటీతో గెలిచారని అన్నారు. ఈటల రాజేందర్ గెలుపులో భాగమైన ప్రతి ఒక్క పైస్థాయి నాయకులకు, మహిళా నాయకు రాళ్లకు, కార్య కర్తలకు, అభిమానులకు, బీజేపీ కుటుంబ సభ్యులకు, కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు,శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి విజయాలు మరిన్ని మరింత కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సారథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుచుకుందామన్ని అన్నారు.

కంటోన్మెంట్ కాంగ్రెస్‌దే



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కంటోన్మెంట్ అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేశ్ గెలుపొందారు. బిజెపి అభ్యర్థి వంశ తిలక్‌పై శ్రీ గణేశ్ 14,285 ఓట్లతో గెలుపొందారు. శ్రీ గణేశ్‌కు 45,396 ఓట్లు పోలవ్వగా, వంశ తిలక్‌కు 31,111ఓట్లు, బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత సాయన్నకు 28,863 ఓట్లు పోలయ్యాయి. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దివంగత బిఆర్ఎస్ ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత బిజెపి అభ్యర్థి శ్రీ గణేశ్‌పై విజయం సాధించారు. అనంతరం ఆమె రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉప ఎన్నిక నిర్వహించాల్సి వచ్చింది. ఈ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దివంగత లాస్య నందిత చెల్లెలు నివేదిత సాయన్నను బరిలోకి దించగా, బిజెపి నుంచి కాంగ్రెస్‌లో చేరిన శ్రీ గణేశ్ ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో బిజెపి వరుసగా ఈ స్థానంలో రెండో స్థానంలోనే నిలవగాబిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత మూడో స్థానంలో నిలవడంతో ఆ పార్టీ తన సిటింగ్ స్థానాన్ని కోల్పోయినట్లయ్యింది.

65కు చేరిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య

కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ గెలవడం ద్వారా ఆ పార్టీ బలం అసెంబ్లీలో 65కు పెరిగింది. బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో వారిని కలుపుకుంటే కాంగ్రెస్ బలం 67కు పెరిగింది. సిపిఐ ఒక స్థానంతో కలిపితే 68కి చేరుకున్నట్టయ్యింది. దీంతో బిఆర్ఎస్ బలం 39నుంచి 36కు పడిపోయింది. కాగా, తెలంగాణలో 17 ఎంపి స్థానాల్లో బిఆర్ఎస్ జీరో స్థానాలకే పరిమితం కాగా, అన్ని స్థానాల్లో కారు పార్టీ మూడో స్థానంలోనే ఉంది. మెదక్ సీటుపై బిఆర్ఎస్ ఆశలు పెట్టుకున్నా అక్కడ రఘునందన్ రావు భారీ మెజార్టీతో గెలుపొందడం విశేషం.

నీట్ యుజి ఫలితాలు విడుదల

దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి 2024 ఫలితాలు విడుదలయ్యాయి. ఇటీవల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) నీట్ యుజి పరీక్ష ప్రాథమిక కీ విడుదల చేసి, అభ్యంతరాలు స్వీకరించింది. వాటిని పరిగణనలోకి తీసుకున్న ఎన్‌టిఎ మంగళవారం తుది సమాధానాల కీ తో పాటు ఫలితాలను విడుదల చేసింది. నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, మే 5వ తేదీన దేశవ్యాప్తంగా 571 కేంద్రాలలో పరీక్ష జరిగింది. ఎంబిబిఎస్, బిడిఎస్, బిఎస్ఎంఎస్, బియుఎంఎస్, బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఏటా ఈ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శం

మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయకుమార్ గుప్తా... టపాసులు కాల్చి సీట్లు పంచి పెడుతూ సంబరాలు చేశారు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఒరవాడిని సృష్టించి పిఠాపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ సాధించిన కొణిదల పవన్ కళ్యాణ్ గెలుపు దేశానికి ఆదర్శమని కూకట్పల్లి చెందిన జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్తా అన్నారు.గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం , బిజెపి పార్టీలతో కలిసి తో జనసేన పార్టీ కూటమిలో భాగంగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలుపొంది కూటమి విజయకేతంలో భాగమయ్యారు. ముఖ్యంగా పిఠాపురం నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించిన పవన్ కళ్యాణ్ 70 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీ సాధించి విజయం పొందారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమన్న వైసీపీ నేతల అహంకారపు ధోరణికి తన విజయంతో సమాధానం చెప్పారు .అహంకారం ఎప్పటికీ పనిచేయదని గత అధికార ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారు. ఎవరిని తక్కువ అంచనా వేయొద్దని తన గెలుపుతో నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను తనదైన శైలిలో అభివృద్ధి చేసి చూపించడం పవన్ కళ్యాణ్ ప్రత్యేకత అన్నారు.తనకు విజయం అందించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలతో పాటుగా తన మిత్రపక్షాలైన కూటమి తెలుగుదేశం,బిజెపి నేతలకు జై కుమార్ గుప్తా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు స్నేహితుల్లో టపాసులు కాల్చి సీట్లు పంచి పెడుతూ సంబరాలు నిర్వహించారు.

విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్

సర్టిఫికెట్ అందజేత

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్

మహబూబాబాద్ ఎంపీగా భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఈ మేరకు మంగళవారం సాయంత్రం మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌లో గెలుపొందిన పోరిక బలరాం నాయక్‌కి సర్టిఫికెట్ అంద జేశారు.లిలిపార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రజా ప్రతి నిధులకు,రెవెన్యూ యంత్రాంగం,పోలీసు యంత్రాంగం,జిల్లా అధికారులకు వారి సిబ్బందికి,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి, ప్రజలకి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కౌంటింగ్ అబ్జర్వర్లు ఎం ఎస్ గద్వి,రచిత్ రాజ్,అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్,ములుగు అడిషనల్ కలెక్టర్ శ్రీజ,ఏటూరునాగారం ఐ.టి.డి.ఏ పి.ఓ చిత్రా మిశ్రా,భద్రాచలం ఐ.టి.డి.ఏ పి.ఓ ప్రతీక్ జైన్,ఆర్డీవో అలివేలు, సిఇఒ నర్మద, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

షాక్ మార్కెట్...

ముంబై : ఎన్నిక ల ఫలితాల నేపథ్యంలో దేశీయ స్టాక్‌మార్కెట్లు తీవ్ర అలజడికి లోనయ్యాయి. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ఆశించిన మేరకు సీట్లు సాధించక పోవడంతో మార్కెట్లు పేక మేడలా కుప్పకూలి పోయాయి. మార్కెట్‌లో అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. దీంతో భారతీయ స్టాక్‌మార్కెట్ చరిత్రలో ఎన్నడూ చూడనంత భారీ పతనాన్ని చవిచూసింది. మార్కెట్ పతనంతో ఒక్క రోజే ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్లు నష్టపోయారు. మార్కెట్‌లో అత్యధికంగా పతనమైన స్టాక్స్‌లో అదానీ గ్రూప్ చెందినవే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వ కంపెనీల షేర్లలో కూడా భారీ క్షీణత కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బిఎస్ఇ సెన్సెక్స్ 4389.73 పాయింట్ల (5.74 శాతం) న ష్టంతో 72,079 పాయింట్ల వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 1379.40 పాయింట్ల (5.93 శాతం) పతనంతో 21,884.50 పాయింట్ల వద్ద స్థిరపడింది.

భారీగా నష్టపోయిన ఇన్వెస్టర్లు

భారత స్టాక్ మార్కెట్‌లో భారీ పతనం కారణంగా ఒక్క రోజులో ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్లకు పైగా నష్టపో యారు. మంగళవారం బిఎస్ఇలో లిస్టయిన స్టాక్‌ల మార్కెట్ క్యాప్ రూ.395.42 లక్షల కోట్ల వద్ద ముగిసింది. గత ట్రేడింగ్ సెషన్‌లో రూ.426 లక్షల కోట్లుగా ఉంది. స్టాక్ మార్కెట్‌లో మొత్తం 3,934 స్టాక్స్ ట్రేడ్ అవగా, 3,349 స్టాక్స్ నష్టాలతో ముగిశాయి. 488 షేర్లు మాత్రమే పెరిగా యి. 97 షేర్ల ధరల్లో ఎలాంటి మార్పు కనిపించలేదు. 30 సెన్సెక్స్ స్టాక్స్‌లో 25 క్షీణించగా, 5 స్టాక్స్ పెరిగాయి. ఎన్‌టి పిసి, ఎస్‌బిఐ షేర్లు దాదాపు 15 శాతం పడిపోయాయి. ఎల్ అండ్ టి, పవర్ గ్రిడ్ షేర్లు 12 శాతానికి పైగా తగ్గాయి. హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు దాదాపు 5.74 శాతం పెరిగాయి.

ఇంధన రంగం స్టాక్స్ కుదేలు

మార్కెట్‌లో అతిపెద్ద క్షీణత ఇంధన రం గం స్టాక్‌లలో కనిపించింది. నిఫ్టీ ఎనర్జీ ఇండెక్స్ 12.47 శాతం లేదా 5357 పాయింట్ల పతనంతో ముగిసింది. బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల కారణంగా నిఫ్టీ బ్యాం కింగ్ ఇండెక్స్ 7.95 శాతం లేదా 4051 పాయింట్లు నష్టపోయింది. దీం తో పాటు కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆయి ల్ అండ్ గ్యాస్, మెటల్స్, ఆటో, ఐటి, ఫార్మా రంగాల షే ర్లు కూడా నష్టాల తో ముగిశాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్‌లు అత్యధిక పతనం చూశా యి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 4,202 పా యింట్లు (7.88 శాతం) పతనంతో ముగియగా, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1,406 పాయింట్లు (8.23 శాతం) పతనంతో ముగిసింది.

కరోనా సమయంలో 5.94% పతనం

మే 2020 తర్వాత మార్కెట్‌లో ఇదే అతిపెద్ద ప తనం, అప్పుడు కరోనా కారణంగా మార్కెట్ 5.94 శాతం పడిపోయింది. 202 ఏప్రిల్ 30న సెన్సెక్స్ 33,717 స్థాయిలో ఉంది, ఇది మే 4న 2002 పా యింట్లు తగ్గి 31,715కి పడిపోయింది. స్టాక్ మార్కెట్ 2020 మే 1, 2, 3 తేదీలలో మూసివేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 05-06-2023

జనసేన..

100% స్ట్రైక్ రేట్!

పోటీ చేసిన 21 స్థానాల్లోనూ గెలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత ఎన్నికల్లో 137 స్థానాల్లో పోటీచేసి ఒకే ఒక్క ఎమ్మెల్యే సీటు మాత్రమే గెలిచిన పార్టీ.. ఆ పార్టీ అధినేత పోటీ చేసిన రెండు సీట్లలో ఓటమి పాలయ్యారు. పార్టీ పెట్టి పదేళ్లు అవుతున్నా అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేదు. పార్లమెంట్ ఊసే లేదు. మళ్లీ జీరో నుంచి ప్రారంభించాలి. అయినా జనసేన అధినేత పవన్ కల్యాణ్ వెనక్కి తగ్గలేదు. మొక్కవోని దీక్షతో ముందడుగు వేశారు. తక్కువ సీట్లతో ఎన్నికల బరిలోకి దిగారు. జగన్‌ను ఓడించాలన్న భారీ లక్ష్యాన్ని పెట్టుకున్నారు. తనకున్న ప్రజాబలంపైనే నమ్మ కం పెట్టుకున్నారు. వైసీపీని గద్దె దించడానికి భారీ యుద్ధం చేశారు. కూటమి కోసం తన సీట్లను త్యాగం చేశారు. చివరకు జనసేన పోటీచేసిన 21 స్థానాలనూ గెలిపించుకున్నారు. ముందే చెప్పినట్లు వైసీపీని చిత్తుగా ఓడించారు. ఇప్పుడు జనసేన అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్నికల ముందు 98శాతం స్ట్రైక్ రేట్ చూపించాలని పార్టీ నాయకులను పవన్ ఆదేశించారు. కానీ ప్రజలు మాత్రం జనసేన అభ్యర్థులకు 100 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారు. పిఠాపురం నుంచి రైల్వేకోడూరు వరకూ ప్రతి అభ్యర్థి మంచి మెజారిటీతో విజయం సాధించారు. జనసేన 18స్థానాల్లో గెలుస్తుందని ఆ పార్టీ నాయకులే చెప్పుకున్నారు. వారు కూడా ఊహించని స్థాయిలో పోటీచేసిన అన్నిచోట్లా ఆ పార్టీ గెలుపొందింది. పిఠాపురంలో దాదాపు 69వేల మెజారిటీతో పవన్ గెలిచారు. తిరుపతిలో స్థానికేతరుడైనా దాదాపు 50వేల మెజారిటీతో గెలిచారు. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పుడు కాంగ్రెస్ నేతలు ఆయన్ను టార్గెట్ చేసి వ్యక్తిగత విమర్శలు చేశారు. అయితే ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖరరెడ్డి విజ్ఞతతో ఆలోచించి, చిరంజీవిపై విమర్శల జోరు తగ్గించారు. కానీ జగన్ మాత్రం అహంకారంతో పవన్‌పై లేనిపోని నిందలు వేస్తూ, అసరాని మాటలన్నారు. సోషల్ మీడియాలో బండబూతులు తిట్టించారు.

చంద్రబాబుకు చిరంజీవి శుభాకాంక్షలు

అరుదైన విజయాన్ని అందుకున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు చిరంజీవి శుభాకాంక్షలు తెలిపారు. 'ఈ మహత్తర విజయం, మీ మీద ప్రజలకు ఉన్న నమ్మకానికి, మీ నాయకత్వ పటిమకు, రాష్ట్రానికి గత వైభవం తిరిగి తేగలిగిన మీ దక్షతకు నిదర్శనం. మీ మీద, పవన్ కల్యాణ్, మోదీ మీద ప్రజలు కనబరచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుని, రాజధాని లేని, గాయపడిన రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టి నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాం'అని చిరంజీవి అన్నారు.

గేమ్ చేంజర్‌గా మారిన భువనగిరి పార్లమెంట్ ఓటర్లు

బిజెపి అంచనాలు తారుమారు

ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

చామల కిరణ్ కుమార్ రెడ్డి

రౌండ్ రౌండ్ కు ఆధిపత్యం

చెలాయించిన చామల

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి పార్లమెంట్ 7 సెగ్మెంట్లలో అన్ని రాజకీయ పార్టీల అంచనాలను తలకిందులు చేస్తూ గేమ్ చేంజర్ లు గా మారారు. పార్లమెంట్ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీతో పాటు భారతీయ జనతా పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని హోరాహోరీగా ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభ్యర్థి అయిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని నాటకీయ ఫక్కీలో భువనగిరి అభ్యర్థిగా ప్రకటించి ఆశావాహుల ఆశలపై నీళ్లు చల్లిన విషయం తెలిసింది. అభ్యర్థిని ఎంపిక చేయడమే గాక గెలిపించే బాధ్యత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అసెంబ్లీ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలపై బాధ్యత ఉంచడమే గాక చామల గెలుపు బాధ్యతలను వీరి భుజస్కందాలపై ఉంచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చామల గెలుపు కోసం ముమ్మరంగా అన్ని నియోజకవర్గాలలో ప్రచారం నిర్వహించారు. బిజెపి అభ్యర్థి విజయం కోసం కేంద్ర మంత్రి అమీషాతోపాటు కేంద్ర మంత్రులు, భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు ప్రచారం నిర్వహించారు, టిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల సామాజిక వర్గాలతో ఆత్మీయ సమ్మేళానలు నిర్వహించారు. ఒకానొక సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం నుండి నిష్క్రమించడంతో బిజెపి గెలుపు ఖాయమని వారు భావించారు. అయితే వారి అంచనాలను తలకిందులు చేస్తూ భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లోని ఏడు నియోజకవర్గాల ఓటర్లు విలక్షణమైన తీర్పునిచ్చారు. స్వల్ప మెజార్టీతో విజయం సాధించుతానన్న ధీమాతో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని 2లక్షల 22 వేల పైచిలుకు అఖండ మెజార్టీతో గెలిపించారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ అభ్యర్థికి 15వేల 361 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల్ కిరణ్ కుమార్ రెడ్డికి 293 వేల ఓట్లు, బిజెపి అభ్యర్థికి 1,983 ఓట్లు పోలయ్యాయి, తదుపరి రెండవ రౌండ్ నుంచి ప్రారంభమైన ఆదిపత్యం ప్రతి రౌండ్ రౌండ్‌కు 10,000 మెజార్టీ సాధిస్తూ ఓటింగ్ ప్రక్రియ 23వ రౌండ్ కు ముగిసేనాటికి 2లక్షల 22 వేల పైచిలుకు భారీ మెజార్టీ ఓట్లు సాధించి చారిత్రాత్మక విజయాన్ని నమోదు

చేసుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ ముగిసే సమయానికి చామల కిరణ్ కుమార్ రెడ్డి 6 లక్షల 23,762 ఓటు సంపాదించారు. ప్రత్యర్థులైన భారతీయ జనతా పార్టీ ఏ రౌండ్ లలో కూడా కాంగ్రెస్ పార్టీ అధిపత్యానికి నిరోధించలేకపోయింది. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తన సామాజిక వర్గానికి చెందిన ఓట్ల తో పాటు బీఆర్ఎస్ ఓట్లు, బిజెపి క్యాడర్ ఓట్లతో మొత్తం 4,01,513 లక్షల కోట్లు సాధించి ఓటమి పాలయ్యారు.

నన్ను ఆశీర్వదించిన భువనగిరి ప్రజల రుణం తీర్చుకుంటా

ఎన్ఎస్‌యు, యూత్ కాంగ్రెస్ నాయకుడిగా గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి సేవలందించిన లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దింపి నన్ను భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ ప్రజలు దీవించి విజయం సాధించి పెట్టినందుకు వారికి నేను నిండు హృదయంతో రుణ పడి ఉంటానని చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

భువనగిరి పురవీధుల్లో కాంగ్రెస్ క్యాడర్ సంబరాలు.. విజయోత్సవ ర్యాలీ..

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హ్యాట్రిక్ విజయం సాధించినందుకు కాంగ్రెస్ పార్టీ

యాదాద్రి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హనుమంతు కె.జెండాగే నుండి ప్రమాణ పత్రం స్వీకరిస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి

క్యాడర్ భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. బాన సంచారాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కౌంటింగ్ కేంద్రం నుండి భారీ వాహనాలలో కాంగ్రెస్ పార్టీ నినాదాలు ఇస్తూ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి విజయాన్ని గ్లాశిస్తూ 5 కిలోమీటర్ల మేర భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తదనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు విజయం సాధించారు, వారి అడుగుజాడల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించారు..ఈ సందర్భంగా ఆరు నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో పాటు, వివిధ ప్రాంతాల నుండి కౌంటింగ్ కేంద్రానికి తరలివచ్చిన నాయకులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, సీనియర్ నాయకులు రవికుమార్, మున్సిపల్ చైర్మన్ పోతరెట్టి వెంకటేశ్వర్లు, సేవా రాష్ట్ర నాయకులు పిట్టల బాలరాజ్ మంగ ప్రవీణ్, కౌన్సిలర్లు వీరపాక నరసింహ పడి గల ప్రవీణ్, డి రాములు మహిళా పార్టీ అధ్యక్షురాలు నీలం పద్మ పి రజిని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి భారీ సంఖ్యలో కాంగ్రెస్

చెరి సగం.. గెలిచిన అభ్యర్థులు వీరే..

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు ఎనిమిది స్థానాలు..ఎంఐఎంకు హైదరాబాద్ స్థానం

కూటమి సునామీ..

పవన్‌తో చంద్రబాబు భేటీ.. ప్రభుత్వ ఏర్పాటుపై చర్చ

ఎన్నికల ఫలితాల్లో విస్పష్టమైన మెజార్టీ రావడంతో టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌తో భేటీ అయ్యారు. గుంటూ జిల్లా మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించా రు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరం అభినందనలు తెలియజేసు కున్నారు. అనంతరం ప్రత్యేకంగా భేటీ అయిన నేతలు ప్రభుత్వ ఏర్పాటు, సిఎం ప్రమాణ స్వీకారానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించినట్లు సమాచారం.

జూన్ 9న చంద్రబాబు ప్రమాణ స్వీకారం?

అసెంబ్లీ ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో టిడిపి అభ్యర్థులు గెలుపు దిశగా దూసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారం తేదీని పార్టీ నేతలు ఖరారు చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జూన్ 9న రాజధాని అమరావతి కేంద్రంగా సిఎంగా ప్రమాణం చేస్తారని తెలుస్తోంది.

8 జిల్లాల్లో ఖాతా తెరవని వైసిపి

ఎపి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి సునామీ సృష్టించింది. అ యితే మొన్నటి వరకు అధికారంలో ఉన్న వైసిపి ఘోరమైన పరాజయాన్ని చవిచూసింది. ఏకంగా ఎని మిది జిల్లాల్లో ఆ పార్టీ ఖాతా కూ డా తెరవలేదు. కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విజయ నగరం, శ్రీకాకుళం, నెల్లూరు, ప్రకాశం జిల్లాలో ఒక్క స్థానాన్ని కూడా వైసిపి గెలవలేకపోయింది. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత గుంటూరు, కృష్ణా జిల్లాల్లో స్వీప్ చేయటం ఇదే తొలిసారి.

కుప్పంలో చంద్రబాబు ఘన విజయం

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గంలో ఘన విజయం సాధించారు. తన సమీప వైసిపి ప్రత్యర్థి కెఆర్ జె భరత్‌పై చంద్రబాబు 47,340 ఓట్ల తేడాతో గెలుపొందారు. మొత్తం 18 రౌండ్ల ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి చంద్రబాబుకు 1,20,926 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి భరత్‌కు 73,585 ఓట్లు వచ్చాయి.

వైసిపి కంచుకోటలో టిడిపి విజయం

వైసిపి కంచుకోట కడప జిల్లాలో టిడిపి జెండా ఎగిరింది. కడప అసెం స్థానం నుంచి టిడిపి తరపున పోటీ చేసిన రెడ్డప్పగారి మాధవిరెడ్డి విజయం సాధించారు. వైసిపి అభ్యర్థి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ భా షాపై గెలుపొందారు. అటు ప్రొద్దుటూరులో వైసిపి అభ్యర్థి రాచమల్లు పై టిడిపి నేత వరదరాజులరెడ్డి గెలిచారు. అలాగే ఉరవకొండ పయ్యావుల కేశవ్(టిడిపి), ప్రత్తిపాడులో సత్యప్రభ(టిడిపి), రాజానగరం లో బత్తుల రామకృష్ణ (జనసేన), తణుకు-అరిమిల్లి రాధా కృష్ణ(టిడిపి), గాజువాకలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై పల్లా శ్రీనివాస్‌రావు విజయం సాధించారు. అటు ఆచంటలో టిడిపి అభ్యర్థి పితాని సత్యనారాయణ, పార్వతీపురంలో టిడిపి అభ్యర్థి బొనెల్ విజయ్ గెలుపొందారు. అలాగే ఉండిలో రఘురామకృష్ణంరాజు (టిడిపి), భీమవరంలో జనసేన అభ్యర్థి రామాంజనేయులు 60 వేల మెజార్టీతో గెలిచారు.

భారీగా తగ్గిన జగన్ మెజార్టీ

వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పులివెందుల అసెంబ్లీ నియోజవర్గం నుంచి విజయం సాధించారు. జగన్మోహన్ రెడ్డికి 61,169 ఓట్ల మె వచ్చింది. గత ఎన్నికల్లో ఆయన 90 వేలకుపైగా మెజార్టీ సాధించారు. కానీ ఈ సారి ఆయన మెజార్టీ 30వేలకు తగ్గిపోయింది.

గుడివాడలో కొడాలి నానికి ఘోర ఓటమి

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు -2024లో పలువురు వైసిపి సీనియర్ నేతలు అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు. ఆ జాబితాలో గుడివాడ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన మాజీ మంత్రి, వైసిపి కీలక నేత కొడాలి నాని (వెంకటేశ్వర రావు) కూడా చేరిపోయారు. తన ప్రత్యర్థి, టిడిపి నేత వెనిగండ్ల రాము చేతిలో ఆయన దారుణ ఓటమిని చవిచూశారు. వెనిగండ్ల రాము ఏకంగా 51 వేల మెజారిటీతో ఘన విజయం సాధించారు.

షర్మిల ఓటమి

ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల్లో కడపలో వైఎస్ అవినాష్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఇక్కడ 60 వేలకుపైగా మెజార్టీతో గెలుపొందగా.. షర్మిలకు కేవలం 1.35 లక్షల ఓట్లే వచ్చాయి. తన తమ్ముడు అవినాష్‌కు 5 లక్షలకు పైగా ఓట్లు పోలయ్యాయి. అవినాష్‌కు టిడిపి అభ్యర్థి సుబ్బరామిరెడ్డి గట్టి పోటీ ఇచ్చారు.

ఎపి ప్రజలు తిరుగులేని తీర్పు ఇచ్చారు : ప్రధాని మోడీ

ఎపిలో బిజెపి-టిడిపి-జనసేన కూటమి అద్భుత ఫలితాలు సాధించడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. 'ఈ మహత్తర విజయం నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, టిడిపి, జనసేన, ఎపి బిజెపి కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎపి సర్వతోముఖాభివృద్ధికి మేం కృషి చేస్తాం. రాబోయే రోజుల్లో ఎపి మరింత అభివృద్ధి చెందేలా పాటుపడ తాం' అని ప్రధాని మోడీ వివరించారు.

కెసిఆర్ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.

కెటిఆర్ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, -జనసేన, -బిజెపి కూటమి అద్భుత విజయం సాధించినందుకు గాను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌లకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ శు భాకాంక్షలు తెలిపారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ, ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర ప్రజలు మరింత విజయపథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066